# పార్టీ సభ్యులకు బీమా పరిహారం

## మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన మాజీ మంత్రి హరీశ్

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి హరీశ్

సత్తుపల్లి టౌన్, మే 24: మండలంలోని తుంబూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జహీర్‌పాషా, కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని కలిగి ఉండడంతో రూ.2 లక్షల చొప్పున పరిహారం మంజూరైంది. కాగా, శుక్రవారం సత్తుపల్లి వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు మృతుల కుటుంబ సభ్యులకు ఆ బీమా పరిహార చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ సభ్యులకు ఎల్లప్పుడూ తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, ఇతర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాకేశ్‌రెడ్డి, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మోతీనగర్‌లో యువకుడి ఆత్మహత్య

మామిళ్లగూడెం, మే 24: ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. త్రీ టౌన్ సీఐ రమేష్ తెలిపిన వివరాలు.. మోతీనగర్ ప్రాంతంలో నివాసముంటున్న సాయిని శ్రీను (29), ఫ్లెక్సీ పనులు చేస్తుంటాడు. కుటుంబ కలహాల కారణంగా ఆయన భార్య, తన ఇద్దరు పిల్లలతో కలిసి కొన్నాళ్ల నుంచి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్లలోని పుట్టింటిలో ఉంటున్నది. శ్రీను, తన తల్లి నర్సమ్మతో కలిసి ఉంటున్నాడు. అతడు శుక్రవారం మధ్యాహ్నం తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి నర్సమ్మ ఫిర్యాదుతో కేసు నమోదైంది.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **చాపల వెంకటరామయ్య**, W/o : **రమణయ్య, వయస్సు** : 48 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : 6-113, నూతనకల్ గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తల్లాడ రెవిన్యూ మండల పరిధిలోని, నూతనకల్ గ్రామపంచాయితీ ఏరియాలోని, నూతనకల్ రెవిన్యూ రికార్డు దాఖలా 1-77/8 నెంబరు గల ఇంటికి సంబంధించిన ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణము 181.3 చ॥గ॥ స్థలము లేదా 151.58 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం.696/2024** గల ఖాళీ నివేశన స్థలమునకు సరిహద్దులు : **తూర్పు**: రోడ్డు, **పడమర** : షేక్ సిద్దాసాహెబ్ గారి స్థలము, **ఉత్తరం** : తోట వెంకటేశ్వర్లు గారి స్థలము, **దక్షిణం** : గుర్రం వెంకటనర్సయ్య గారి స్థలము
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మేకల తిరుపతిరావు**, S/o : **ముత్తయ్య, వయస్సు** : 41 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 7-184, కల్లూరు గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కల్లూరు గ్రామ పంచాయితీ కల్లూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 419/ఎ/ఉ/1 మింజమలె 14-34 నెంబరు గల ఇంటికి సంబంధించి ప్రక్కన ఉన్న ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణం 121-00 చ॥గ॥లకు సమానమగు 101.17 చ॥మీ॥లు, (ఖాన్ ఖాన్ పేట వార్డు నెం. 14లో సంజీవయ్య కాలనీ నందు), **డాక్యుమెంట్ నెం. 654/2022** గల ఖాళీ నివేశన స్థలమునకు సరిహద్దులు : **తూర్పు**: ఆరె శ్రీనివాసరెడ్డి గారి స్థలం, **పడమర** : చేముప్రభాకర్‌రావు గారి ఇల్లు, **ఉత్తరం** : 9 అడుగుల వెడల్పు గల దారి, **దక్షిణం** : మేకల వీరాస్వామి గారి స్థలము..
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మలిశెట్టి కవిత**, W/o : **నాగేశ్వరరావు, వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 4-15, వెంకట్రాపురం, పోచారం గ్రామము, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్ కూసుమంచి మండల పరిషత్, పోచారం గ్రామ పంచాయితీ పరిధిలో పోచారం గ్రామ కంఠం మరియు రెవిన్యూ నందు గల నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 579-51లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 484-54లు. అందు గల అసెస్మెంట్ నెం. 634తో ఇ.నెం. 4-104/1గా గల గృహము మరియు టాయిలెట్స్‌తో సహా ఆర్.సి.సి. నిర్మాణము వైశాల్యము చ॥అ॥ 369.85లు. మరియు ఎ.సి.సి. నిర్మాణము వైశాల్యము చ॥అ॥ 252.47లు. **డాక్యుమెంట్ నెం.1974/2024** గల అట్టి గృహసహిత నివేశన స్థలమునకు సరిహద్దులు : **తూర్పు**: యం.వీరయ్య గారి గృహము, **పడమర** : ఎస్.వీరభద్రం గారి గృహము, **ఉత్తరం** : గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణం** : యం.రామయ్య గారి గృహము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **గుగులోత్ కృష్ణ**, S/o : **భీలు, వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : వ్యవసాయము, **నివాసం** : ఇ.నెం. 3-40/2, ఆరెకోడు తండ గ్రామము, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండలం పరిధిలోని, చిమ్మపూడి గ్రామ పంచాయితి పరిధిలోని, చిమ్మపూడి రెవిన్యూ గ్రామములోని, సరేవ నెంబరు : 224/ఇ, 224/ఇ/2, 224/ఇ/3, 226/ఇ/3, 227/ఇ/1, 226/ఇ/2/1, 230/ఇ, 230/ఇ, 230/ఇ, 249/1, 250, 224/ఇ/4/1, 224/ఇ/4, 224/ఇ/4/2, 224/ఇ/5/2, 224/ఇ/2/1, 229/ఇ, 224/ఇ/2/2, 228/ఇ, 229/ఇ, 224/ఇ/2/3, 226/ఇ/4, 227/ఇ, 231/ఇ, 224/ఇ/5/1 మరియు 224/ఇ/5, మింజమలె, లోహిత గోల్డన్ సిటీ-2, నందు గల ప్లాటు నెం. 1758, విస్తీర్ణం : 111.11 చ॥గ॥ లేక తత్సమానం 92.89 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 863/2024** గల అట్టి విక్రయానికి సరిహద్దులు : **తూర్పు**: ప్లాటు నెం. 1689, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 1757, **దక్షిణం** : ప్లాటు నెం. 1759.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఖమ్మం, వైరా టౌన్, వేంసూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు

# బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టంకట్టండి

- మొదటి ప్రాధాన్య ఓటు వేసి రాకేశ్‌రెడ్డికి అధిక మెజార్టీ ఇవ్వండి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు

ఖమ్మం/ పెనుబల్లి/ వైరా టౌన్/ కారేపల్లి/ కొణిజర్ల/ వేంసూరు, మే 24: నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడైన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టంకట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిపించాలని కోరుతూ పలు మండలాల్లో శుక్రవారం వారు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేస్తే కలిగే ఉపయోగాల గురించి వివరించారు. పెనుబల్లిలో బీఆర్ఎస్ నాయకులు మికిరిశెట్టి రాము, బోలె సాంబయ్య, కారేపల్లిలో తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము, నాయకులు డేవిడ్, లివింగ్‌స్టన్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు. కొణిజర్లలో బీఆర్ఎస్ నేత పోట్ల శ్రీనివాసరావు, నాయకులు, వేంసూరులో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు మారోజు సురేశ్, యర్రా రమేశ్, రాందాస్, ఖమ్మంలో ఆర్‌జేసీ కృష్ణ, ఎస్‌కే మగ్బుల్, మాటేటి కిరణ్, ఇలియాస్ పాషా, ఎస్‌కే సలీం, ఎస్‌కే లాలా, ఎస్‌కే జమాల్, అజ్జు, ఎండీ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో కరపత్రాలు చూపుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పెనుబల్లిలో పట్టభద్రురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేత

కొణిజర్లలో..

వైరా టౌన్‌లో..

కారేపల్లిలో..

# పాల కోసం బిడ్డ తల్లడిల్లుతున్నడో ఏమో..

- కంటి మీద కునుకు లేకుండా గుండెలవిసేలా రోబిస్తున్న బాలుడి తల్లి
- నాలుగు రోజులు గడిచినా జాడలేని 11 నెలల పసిగందు ఆచూకీ

సత్తుపల్లి టౌన్, మే 24: 'పాల కోసం నా బిడ్డ తల్లడిల్లుతున్నాడో ఏమో.. ఎత్తుకెళ్లిన దుర్మార్గులు కనీసం నా బిడ్డకు పోత పాలైనా పోసి తాగించారో లేదో..' అంటూ గుండెలవిసేలా రోదిస్తోంది ఆ మాతృమూర్తి. నిద్రాహారాలు, కంటి మీద కనుకు లేకుండా ఆ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న తీరు.. ఇంకా అక్కడి వారిని కంట తడిపెట్టిస్తోంది. నాలుగు రోజులు గడుస్తున్నా ఆ పసిగుడ్డు జాడ కానరాకపోవడంతో ఆ కన్నతల్లి గుండెల భారం మరింత బరువెక్కుతోంది. పంటి బిగువన పురుటి నొప్పులు భరించి.. కడుపారా కన్న తన కంటిపాపను.. మాయదారి మార్గంలో వచ్చిన దుండగులు ఎత్తుకెళ్లిపోవడంతో ఆ తల్లి వేదన అరణ్యరోదన అవుతోంది. 11 నెలలుగా తన బిడ్డ ఆలనాపాలనా చూస్తూ మురిసిపోతున్న ఆ మాతృమూర్తి.. నాలుగు రోజులుగా తన బిడ్డ ఆచూకీ కానరాక కకావికలమవుతోంది.

**నాలుగు రోజులైనా కానరాని జాడ..**

సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో నాలుగు రోజుల క్రితం 11 నెలల చిన్నారి కిడ్నాప్‌కు గురైన విషయం విదితమే. పాల్వంచకు చెందిన జంపన్న, దుర్గ దంపతులు పొట్టకూటి కోసం కొన్నేళ్లుగా సత్తుపల్లి వచ్చి గుడిపాడు శివారులోని ఖాళీ స్థలంలో గుడారాలు వేసుకొని నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి గుడారంలో తల్లితో నిద్రిస్తున్న బాలుడు.. అర్ధరాత్రి వేళ కిడ్నాప్‌కు గురయ్యాడు. మెళకువ వచ్చాక తల్లిదండ్రులు లేచి చూస్తే బాలుడు కన్పించలేదు. ఎక్కడ వెతికినా కన్పించకపోవడంతో కన్నీటి పర్యంతమవుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. కాగా, రెండు మూడు రోజులుగా ఓ కారు, ఓ ఆటో రాత్రివేళల్లో ఆ గుడారాల వైపు వచ్చిపోతున్నాయని, ఆ బాలుడు అదృశ్యమైన రోజు కూడా ఓ కారు, ఓ ఆటో ఆ గుడారాల ప్రాంతంలో తిరిగాయని స్థానికులు చెబుతున్నారు. గుడారాల రోడ్డు వద్ద సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి పనిచేయకపోవడంతో చిన్నారి కిడ్నాప్ మిస్టరీ వీడడంలేదు. అయితే, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నామని సీఐ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

కంటతడి పెడుతున్న బాలుడి తల్లి

# తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు: కలెక్టర్

మామిళ్లగూడెం, మే 24: తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండాచర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. తాగునీటి సరఫరా, వర్షాకాలం ముందస్తు చర్యలపై శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్షించారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విలీన గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కొత్త ఆవాసాలు, భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన చోట తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. తాగునీటి విషయమై ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కారం చూపాలని ఆదేశించారు. వ్యవసాయ బావులతో వచ్చే ప్రమాదాలపై, వాటికి రక్షణ గ్రిల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరంపై అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. నగరాల్లోని హోర్డింగుల భద్రత, వాటి నిర్మాణ పటిష్టతపై నివేదిక ఇవ్వాలన్నారు. ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ డి.నర్సింగ రావు, జడ్పీ సీఈవో వినోద్, డీపీవో హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

**ఎన్నికల శిక్షణ పరిశీలన**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సిబ్బందికి స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శిక్షణను జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోరాదని, అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికలలాగానే భావించాలని అన్నారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎస్డీసీ రాజేశ్వరి, అధికారులు సన్యాసయ్య, కె.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్

మామిళ్లగూడెం, మే 24: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి/అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. ఉప ఎన్నిక నోడల్ అధికారులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలక్టోరల్ మార్క్ కాపీ, వెబ్ కాస్టింగ్ సిద్ధం చేయాలన్నారు. సెక్టార్ అధికారులకు 15 వాహనాలను, బ్యాలెట్ బాక్సుల రవాణాకు 30 బస్సులను జీపీఎస్ ట్రాకింగ్ పరికరంతో సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెల 26న రెండోవిడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. డీఆర్‌డీవో సన్యాసయ్య, ఎస్డీసీ రాశేశ్వరి, డీపీవో హరికిషన్, ఎల్‌డీఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎంవీఐ వెంకట రమణ, విద్యుత్ డీఈ రామారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి: డీఏవో విజయనిర్మల

ఖమ్మం రూరల్, మే 23: విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి (డీఏవో)విజయనిర్మల సూచించారు. సారాన్ని బట్టి పంటల సాగు చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, తనగంపాడు, గుదిమళ్ల, గోళ్లపాడు, తీర్థాల, ఆరెంపుల గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన ఆమె.. ఆయా గ్రామాల్లో పంట పొలాల వద్ద రైతులను కలిసి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. వానకాలం సీజన్ పనులు ప్రారంభం కానుండడంతో ముందస్తుగా రైతులు తమ పంట పొలాలలో భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలోనే ఎంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

**వివిధ మండలాల్లో..**

వైరా రూరల్/ రఘునాథపాలెం/ బోనకల్లు/ చింతకాని/ ఎర్రుపాలెం/ కూసుమంచి/ సత్తుపల్లి, మే 24: రైతులందరూ అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఆ సమయంలో కచ్చితంగా రసీదులు తీసుకోవాలని పలు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సుల్లో మాట్లాడారు. నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వరంగల్లులో రైలు కిందపడి ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

- బాలిక మృతి, యువకుడికి తీవ్రగాయాలు
- మైనర్‌పై ఖమ్మం త్రీటౌన్ పీఎస్‌లో మిస్సింగ్ కేసు

ఖిలావరంగల్, మే 24: రైలు కిందపడి ప్రేమజంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. యువకుడు తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య పన్నెండు మోరీల సమీపంలో జరిగింది. జీఆర్పీ ఎస్సై ఐలయ్య, స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం సారథినగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని సుష్మ (17)తో సోషల్‌మీడియా ద్వారా వరంగల్ కాశీబుగ్గకు చెందిన కూలి పనిచేసే మేక మల్ల చెన్నకేశవ (19)తో పరిచయం ఏర్పడింది. బాలిక తరచూ అతడితో ఫోన్‌లో మాట్లాడుతుండడంతో తల్లిదండ్రులు ఫోన్ తీసుకొని మందలించారు. దీంతో ఆమె కోపంతో తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి గురువారం ఇంటి నుంచి బయలుదేరి వరంగల్‌కు చేరుకొని ప్రియుడు చెన్నకేశవను కలిసింది. ఇదే విషయమై సుష్మ కుటుంబసభ్యులు ఖమ్మం త్రీటౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో ప్రేమికులు ఇద్దరు హంటర్ రోడ్డులోని పన్నెండు మోరీల వద్ద రైల్వేట్రాక్‌పైకి చేరుకున్నారు. ఫోన్ ఆన్ చేసిన సుష్మ.. ఇంటికి ఫోన్ చేసింది. తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు. లొకేషన్ సమాచారాన్ని జీఆర్పీ పోలీసులకు ఇచ్చారు. పోలీసులు చేరుకునేలోపే చెన్నయ్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడాడ్డు. ఈ ఘటనలో బాలిక తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ప్రేమికుడు తీవ్ర గాయాలతో రైలు పట్టాల పక్కన పడిపోయాడు. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, జీఆర్పీ పోలీసులు బాలిక మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# 'రాయల' కుటుంబానికి పరామర్శ

రాయల చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న హరీశ్‌రావు, నామా, మధు

పెనుబల్లి, మే 24: అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతిచెందిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం పరామర్శించారు. తల్లాడ మండలం మిట్టపల్లిలోని రాయల స్వగృహానికి చేరుకున్న ఆయన.. ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్యతో కలిసి రాయల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన సీనియర్ నాయకుడు రాయల అని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

తిరుమలాయపాలెం, మే 24: ఆగి ఉన్న కారును బైక్ ఢీకొట్టిన ఘటనలో చిన్నారి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రం సమీపంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడేనికి చెందిన కాసాని కరుణాకర్ తన మేనల్లుడు బోలగాని రితీశ్‌కుమార్‌తో కలిసి బైక్‌పై పాలేరు సంతకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో తిరుమలాయపాలెం సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న రితీశ్‌కుమార్(6)కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గాయపడిన కరుణాకర్‌ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యాపేట జిల్లా గరిడపల్లి మండలం కల్మాల గ్రామానిక